


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 16-12-2025 | సంపుటి - 26 | సంచిక -208 | రూ : 4 | పేజీలు: 8


## ఢిల్లీని కమ్మేసిన
# దట్టమైన పొగమంచు..

- 'తీవ్ర' స్థాయికి చేరిన వాయు నాణ్యత సూచీ
- వంద విమానాల రద్దు.. 300కి పైగా ఆలస్యం
- పలు రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్న వైనం
- నిర్మాణాలపై నిషేధం, ఆఫీసులకు వర్క్ ఫ్రమ్ హోమ్
- ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ



2లో

## రవీంద్ర భారతి ప్రాంగణంలో
# ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

- విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- కార్యక్రమానికి హాజరైన బండారు దత్తాత్రేయ, శ్రీధర్ బాబు, రామచందర్ రావు
- తూర్పు గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించిన 7.2 అడుగుల విగ్రహం



2లో

## ముంబైలో ఇద్దరు టెర్రరిస్టులను అరెస్టు చేసిన
# పంజాబ్ పోలీసులు

- గ్యాంగ్‌స్టర్ నుంచి ఉగ్రవాదులుగా మారిన ఇద్దరు అరెస్టు
- సాజన్ మాసిహ్, సుఖ్‌దేవ్ కుమార్‌గా గుర్తింపు
- నిషేధిత ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్నట్లు డీజీపీ వెల్లడి



2లో



2లో

## శబరిమలకు
# పోటెత్తిన స్వాములు..

### 25 లక్షలు దాటిన భక్తుల సంఖ్య

- ఈ మండల యాత్రా సీజన్‌లో 25 లక్షలు దాటిన శబరిమల యాత్రికుల సంఖ్య
- గతేడాది ఇదే సమయానికి 21 లక్షల మంది భక్తుల దర్శనం
- వర్చువల్ క్యూ తేదీలు పాటించకపోవడంతోనే మొదట్లో రద్దీ
- ఈ నెల 27న మండల పూజతో తొలి దశ యాత్ర ముగింపు

## జోర్డాన్..
# చేరుకున్న ప్రధాని మోదీ

- మూడు దేశాల పర్యటనలో భాగంగా జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోదీ
- విమానాశ్రయంలో ప్రధానికి స్వయంగా స్వాగతం పలికిన జోర్డాన్ ప్రధాని
- ఇరు దేశాల దౌత్య సంబంధాలకు 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటన



2లో

## ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ..
# దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

- రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనాన్ని సందర్శించిన చంద్రబాబు
- శ్రీరామచంద్ర మిషన్ అధ్యక్షుడు దాజీతో ప్రత్యేకంగా సమావేశం
- ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ కార్యాలయం ఏర్పాటుపై కీలక చర్చలు





2లో

# చైనా పార్టులు వద్దు..
## రూ.5,000 కోట్లతో
## స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

- భారీగా దేశీయ డ్రోన్లను సమకూర్చుకోనున్న సైన్యం
- కామికేజ్, నిఘా, సుదూర లక్ష్య ఛేదన డ్రోన్ల సమీకరణ
- జామింగ్, స్పూఫింగ్‌ను తట్టుకునేలా ప్రత్యేక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ సామర్థ్యం



2లో

# జోర్డాన్ చేరుకున్న మోదీ... 37 ఏళ్ల తర్వాత ఓ భారత ప్రధాని చరిత్రాత్మక పర్యటన!

జోర్డాన్, డిసెంబర్ 15 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల విదేశీ పర్యటనను సోమవారం ప్రారంభించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన తొలి మజిలీగా జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు. ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా జోర్డాన్ తర్వాత ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. భారత్‌జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటనకు చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని ఒకరు జోర్డాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి. తన రెండు రోజుల పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఇబ్న్ అల్ హుస్సేన్‌తో సమావేశమై ద్వైపాక్షిక, ప్రాంతీయ అంశాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అలాగే, ప్రధాని జాఫర్ హసన్, యువరాజు అల్ హుస్సేన్ బిన్ అబ్దుల్లాతోనూ భేటీ కానున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో ఇరు దేశాలు పరస్పరం సహకరించుకుంటున్నాయి. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడిని జోర్డాన్ రాజు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాల్లో తిరస్కరించాలని స్పష్టం చేశారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు కూడా బలంగా ఉన్నాయి. జోర్డాన్‌కు భారత్ మూడో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి కాగా, ద్వైపాక్షిక వాణిజ్యం 2.8 బిలియన్ డాలర్లుగా ఉంది. ముఖ్యంగా, భారతదేశానికి అవసరమైన ఫాస్ఫేట్, పొటాష్ వంటి ఎరువుల సరఫరాలో జోర్డాన్ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అక్కడి ప్రవాస భారతీయులతో కూడా సమావేశం కానున్నారు. జోర్డాన్‌లో సుమారు 17,500 మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. ఇటీవల అమ్మాన్‌ముంబై మధ్య నేరుగా విమాన సర్వీసులు ప్రారంభం కావడం ఇరు దేశాల మధ్య రాకపోకలను సులభతరం చేసింది.

## ముంబైలో ఇద్దరు టెర్రరిస్టులను అరెస్టు చేసిన పంజాబ్ పోలీసులు

ముంబై, డిసెంబర్ 15 : ముంబైలో గ్యాంగ్‌స్టర్ నుంచి ఉగ్రవాదులుగా మారిన ఇద్దరిని... పంజాబ్ పోలీసులు, కేంద్ర సంస్థల సమన్వయంతో అరెస్టు చేశారు. వారికి నిషేధిత ఉగ్రవాద సంస్థ బబ్బర్ ఖల్సా ఇంటర్నేషనల్ (బీకేఐ)తో సంబంధాలున్నట్లు గుర్తించామని, వారిని అరెస్టు చేశామని డీజీపీ గౌరవ్ యాదవ్ వెల్లడించారు. అరెస్టు చేసిన వారిని గురుదాస్‌పూర్‌లోని వెరోక్ నివాసి సాజన్ మాసిహ్, అమృత్‌సర్‌లోని లాహోరి గేట్ నివాసి సుఖ్‌దేవ్ కుమార్ అలియాస్ మునీష్ బేడీగా గుర్తించారు. నిందితులిద్దరికీ నేర చరిత్ర ఉందని డీజీపీ తెలిపారు. వీరిపై హత్య, హత్యాయత్నం, ఆయుధాలు, పేలుడు పదార్థాల సరఫరా సంబంధిత కేసులు బటాలా, అమృత్‌సర్‌లోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో నమోదైనట్లు వెల్లడించారు. నిందితులిద్దరికీ పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నట్లు తెలిపారు. నిందితులు దుబాయ్, అర్మేనియాతో సహా విదేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పంజాబ్‌లోనూ ఉగ్రవాద కార్యకలాపాలకు సిద్ధమైనట్లు వెల్లడించారు. వారి అరెస్టు రాష్ట్ర పోలీసుల అతిపెద్ద విజయమని అభివర్ణించారు.

## రవీంద్ర భారతి ప్రాంగణంలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ

హైదరాబాద్, డిసెంబర్ 15 : హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రాంగణంలో దివంగత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తదితరులు హాజరయ్యారు. 7.2 అడుగుల ఎత్తు ఉన్న బాలు కాంస్య విగ్రహాన్ని తూర్పు గోదావరి జిల్లాలో ప్రత్యేకంగా తయారు చేయించారు. విగ్రహావిష్కరణలో భాగంగా రవీంద్ర భారతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. బాలసుబ్రహ్మణ్యంకు ఇష్టమైన 20 పాటలతో ఈరోజు సాయంత్రం 50 మందితో సంగీత విభావరి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. రవీంద్ర భారతిలో బాలు విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ గాయని, ఆయన సోదరి ఎస్పీ శైలజ స్పందించారు. రవీంద్ర భారతిలో తన విగ్రహం పెట్టాలన్నది బాలసుబ్రహ్మణ్యం చివరి కోరిక అని వెల్లడించారు. తన విగ్రహాన్ని పెట్టాలని ఆర్కెస్ట్రా వారి వద్ద బాలు వ్యక్తం చేయగా, వారు అతనిని వారించారని అన్నారు. కానీ ఇప్పుడు ఆయన కోరిక నెరవేరిందని ఆమె అన్నారు. తెలుగును మరిచిపోవద్దని, క్రమశిక్షణగా ఉండాలని ఎస్పీ బాలు ఎప్పుడూ చెప్పేవారని అన్నారు.

## ఏపీలో హార్ట్‌ఫుల్‌నెస్ విస్తరణ.. దాజీతో సమాలోచనలు జరిపిన సీఎం

విజయవాడ, డిసెంబర్ 15 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రంగారెడ్డి జిల్లా చేగూరులోని ప్రఖ్యాత కన్హా శాంతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్, హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ అధ్యక్షుడు కమలేశ్ డి పటేల్ (దాజీ) ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం చంద్రబాబు, దాజీ ప్రత్యేకంగా సమావేశమై పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ భేటీలో భాగంగా, ఆంధ్రప్రదేశ్‌లో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ కార్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయంపై చంద్రబాబు దాజీతో సమాలోచనలు జరిపారు. కన్హా శాంతి వనంలో హార్ట్‌ఫుల్‌నెస్ చేపడుతున్న కార్యక్రమాల గురించి దాజీ సీఎంకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ, పర్యావరణం, సుస్థిర వ్యవసాయం, ధ్యానం, యోగా శిక్షణ వంటి అంశాలపై జరుగుతున్న కృషిని ఆయన చంద్రబాబుకు తెలిపారు. శాంతి వనంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి సమీపంలో 1400 ఎకరాల విస్తీర్ణంలో శ్రీరామచంద్ర మిషన్ ఈ శాంతి వనాన్ని అభివృద్ధి చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద మెడిటేషన్ సెంటర్‌గా ఇది గుర్తింపు పొందింది. 8 లక్షలకు పైగా వృక్ష జాతులతో జీవవైవిధ్య కేంద్రంగా పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఇక్కడి హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లీడర్‌షిప్ ద్వారా 'కౌశలం' పేరుతో యువతకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.



## 'నో హెల్మెట్ నో పెట్రోల్' నిబంధనను తీసుకురావడం మంచి ఆలోచన: సీఎం చంద్రబాబు

విజయవాడ, డిసెంబర్ 15 : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా తిరుపతి జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన చర్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారు. ద్విచక్ర వాహనదారుల భద్రత కోసం 'నో హెల్మెట్ - నో పెట్రోల్' నిబంధనను తీసుకురావడం హర్షణీయమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రాణాలను కాపాడే ఇలాంటి కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ నిబంధనపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు 700 మంది పోలీస్ సిబ్బందితో భారీ ఎత్తున హెల్మెట్ అవగాహన బైక్ ర్యాలీ నిర్వహించడాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ ర్యాలీలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు స్వయంగా పాల్గొనడం ద్వారా ప్రజలకు మంచి సందేశం ఇచ్చారని కొనియాడారు. ఉన్నతాధికారుల భాగస్వామ్యం సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపడంతో పాటు, ప్రజల్లో కూడా బాధ్యతను పెంచుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల భద్రత కోసం ప్రభుత్వం తీసుకువచ్చే నిబంధనలు, సూచనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు సూచించారు.

## ఢిల్లీని కమ్మేసిన దట్టమైన పొగమంచు.. 100 విమానాల రద్దు

ఢిల్లీ, డిసెంబర్ 15 : దేశ రాజధాని ఢిల్లీని ఈరోజు ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. వాయు కాలుష్యం 'తీవ్ర' స్థాయికి చేరడంతో నగరం ఉక్కిరిబిక్కిరి అవుతోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయికి పడిపోవడంతో దృశ్యమానత తగ్గింది. ఫలితంగా విమాన, రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) ప్రకారం, ఇవాళ ఉదయం 6 గంటలకు ఢిల్లీలో వాయు నాణ్యత సూచీ 456గా నమోదైంది. ఇది ఈ సీజన్‌లోనే రెండో అత్యంత గరిష్ఠ స్థాయి. ఆదివారం ఏక్యూఐ 461గా నమోదవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అక్షర్‌ధామ్ వద్ద ఏక్యూఐ 493గా, బారాఖంబా రోడ్డులో 474గా నమోదైంది. కాలుష్యం కారణంగా ఏర్పడిన పొగమంచుతో ఢిల్లీ విమానాశ్రయంలో సుమారు 100 విమానాలు రద్దు కాగా, 300కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు 90కి పైగా రైళ్లు 6 నుంచి 7 గంటల పాటు ఆలస్యంగా నడుస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్, ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థలు ప్రయాణికులకు ప్రత్యేక సూచనలు జారీ చేశాయి. ప్రయాణానికి ముందు తమ విమాన సర్వీసుల వివరాలు తెలుసుకోవాలని కోరాయి. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ (సీఏక్యూఎం) గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జీఆర్ఏపీ) కింద అత్యంత కఠినమైన స్టేజ్ IV ఆంక్షలను అమలులోకి తెచ్చింది. దీని ప్రకారం ఢిల్లీఎన్‌సీఆర్ పరిధిలో అన్ని రకాల నిర్మాణ, కూల్చివేత పనులపై నిషేధం విధించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో 50 శాతం సిబ్బందికి వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు జారీ అయ్యాయి. 10వ తరగతి మినహా మిగిలిన తరగతులకు హైబ్రిడ్ విధానంలో క్లాసులు నిర్వహించాలని పాఠశాలలను ఆదేశించారు. మరోవైపు భారత వాతావరణ శాఖ ఢిల్లీకి 'ఆరెంజ్' అలర్ట్ జారీ చేసింది.

## శబరిమలకు పోటెత్తిన భక్తులు.. 25 లక్షలు దాటిన యాత్రికుల సంఖ్య

కేరళ, డిసెంబర్ 15 : శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రస్తుత మండల యాత్రా సీజన్‌లో స్వామివారిని దర్శించుకున్న యాత్రికుల సంఖ్య ఇప్పటికే 25 లక్షలు దాటింది. గతేడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది గణనీయమైన పెరుగుదల అని అధికారులు తెలిపారు. రద్దీ పెరిగినప్పటికీ, పటిష్ఠమైన ఏర్పాట్ల కారణంగా దర్శనాలు సజావుగా సాగుతున్నాయని శబరిమల చీఫ్ పోలీస్ కోఆర్డినేటర్, ఏడీజీపీ ఎస్. శ్రీజిత్ సోమవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గతేడాది ఈ సమయానికి సుమారు 21 లక్షల మంది భక్తులు రాగా, ఈసారి ఆ సంఖ్య 25 లక్షలు దాటిందని ఆయన తెలిపారు. యాత్ర ప్రారంభమైన తొలి రోజుల్లో అధిక రద్దీ కనిపించినా, సకాలంలో తీసుకున్న చర్యలతో పరిస్థితిని అదుపులోకి తెచ్చామన్నారు. వర్చువల్ క్యూ పాసులలో కేటాయించిన తేదీల్లో కాకుండా వేరే రోజుల్లో భక్తులు రావడమే ప్రాథమికంగా రద్దీకి కారణమని ఆయన స్పష్టం చేశారు. కేటాయించిన తేదీల్లోనే వస్తే అందరికీ సౌకర్యవంతంగా దర్శనం లభిస్తుందని సూచించారు. ఈ సీజన్‌లో వారాంతాల్లో కంటే పనిదినాల్లోనే భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటోందని శ్రీజిత్ పేర్కొన్నారు. ఈ నెల చివరి నాటికి రద్దీ మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నామన్నారు. పెరగనున్న భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని, అందరికీ సులభంగా దర్శనం కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. కాగా, ఈ నెల 27న జరిగే మండల పూజతో దాదాపు రెండు నెలల పాటు సాగే వార్షిక యాత్రలో మొదటి దశ ముగియనుంది.



## చైనా పార్టులు వద్దు.. రూ.5,000 కోట్లతో స్వదేశీ డ్రోన్ల కొనుగోలుకు ఆర్మీ సిద్ధం

చైనా, డిసెంబర్ 15: భారత సైన్యం తన సామర్థ్యాన్ని మరింత పెంచుకునే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తితో, సుమారు రూ.5,000 కోట్ల విలువైన పూర్తి దేశీయ డ్రోన్ల కొనుగోలుకు ఆర్డర్లు ఇచ్చేందుకు సిద్ధమైంది. శత్రు దేశాల నుంచి ఎదురయ్యే జామింగ్, స్పూఫింగ్ వంటి ఎలక్ట్రానిక్ యుద్ధ తంత్రాలను సమర్థవంతంగా ఎదుర్కొనేలా ఈ డ్రోన్లను ప్రత్యేకంగా రూపొందించారు. గతంలో పాకిస్థాన్, ఉగ్రవాద సంస్థలపై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని సైన్యం ఈ డ్రోన్ల కోసం కఠినమైన పరీక్షలు నిర్వహించింది. అత్యవసర కొనుగోలు నిబంధనల కింద ఈ ప్రక్రియను చేపడుతుండగా, కేవలం దేశీయ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు మాత్రమే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ఈ డ్రోన్లలో చైనాకు చెందిన విడిభాగాలు ఏమాత్రం ఉండకూడదనే నిబంధనను కఠినంగా అమలు చేస్తున్నారు. ది ఎకనామిక్ టైమ్స్ కథనం ప్రకారం, సైన్యం మూడు రకాల అవసరాల కోసం ఈ డ్రోన్లను సమకూర్చుకోనుంది. వీటిలో తక్కువ దూరంలోని లక్ష్యాలను ఛేదించే కామికేజ్ లేదా లోయిటరింగ్ డ్రోన్లు, సుదూర లక్ష్యాలను గుర్తించి ధ్వంసం చేసి తిరిగి వెనక్కి రాగల ప్రెసిషన్ డ్రోన్లు, నిఘా కోసం ఉపయోగించే యూఏవీలు ఉన్నాయి. ఈ డ్రోన్ల ఎంపిక కోసం భారత సైన్యం ప్రత్యేకంగా ఒక ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ టెస్టింగ్ జోన్‌ను ఏర్పాటు చేసింది. ప్రయోగం మొదలైనప్పటి నుంచే తీవ్రమైన జామింగ్ పరిస్థితులను సృష్టించి వాటి పనితీరును పరీక్షించింది. అలాగే, ఎత్తయిన పర్వత ప్రాంతాల్లో కూడా ఇవి ఎంత సమర్థవంతంగా పనిచేస్తాయో పరిశీలించింది. ఈ పరీక్షల్లో ప్రభుత్వ రంగ సంస్థ అయిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచి, సుమారు రూ.500 కోట్ల విలువైన లోయిటరింగ్ మ్యూనిషన్స్ కాంట్రాక్టును దక్కించుకుంది. ఈ భారీ కొనుగోలుతో భవిష్యత్ యుద్ధాల్లో భారత సైన్యం నిఘా, దాడి సామర్థ్యాలు గణనీయంగా పెరగనున్నాయి.

## అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు కాలం చెల్లిందని పల్లె ప్రజలు ఓటుతో తేల్చిచెప్పారు: కేటీఆర్

హైదరాబాద్, డిసెంబర్ 15 : రెండో దశ పంచాయతీ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరాచక పాలనకు చెంపపెట్టు లాంటివని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో గద్దెనెక్కిందని, ఇప్పుడు ఆ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా స్పష్టమైన తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అద్వితీయ ఫలితాలు సాధించిన బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ... ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో సైతం బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులు సత్తా చాటారని, ఇందుకు కృషి చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. రేవంత్ రెడ్డి రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే కాంగ్రెస్ పార్టీకి ఉరితాళ్లుగా మారాయని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఈ వైఫల్యాలే ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని ఉద్ఘాటించారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయాలు సాధించిందని, కానీ నేడు కాంగ్రెస్ కనీసం సగం పంచాయతీలను కూడా గెలవలేకపోయిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇది అధికార పార్టీపై పల్లెల్లో పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని వివరించారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే పరిస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అభయహస్తం కాదని, అదొక రిక్త హస్తమని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిందని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల నాటికి రేవంత్ అసమర్థ పాలనలో అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను విడిపించే పోరాటంలో తమకు అండగా నిలుస్తున్న ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలుపుతున్నట్లు చెప్పారు. కష్టకాలంలో పార్టీ వెన్నంటి నిలిచిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, వారి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు పార్టీ బంగారు బాటలు వేస్తుందని కేటీఆర్ హామీ ఇచ్చారు.

## అనారోగ్యంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి



ప్రజాస్ఫూర్తి, ఇల్లందు: అనారోగ్యంతో ఎమ్మార్వో ఆఫీస్ లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి ఉపేందర్ ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఉపేందర్ వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందాడు. ఉపేందర్ మృతికి ఎమ్మార్వో, ఆఫీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

### విజయవంతంగా అర్బన్ ఇంటర్నేషనల్
## స్కూల్ స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : గాజుల రామారంలో నూతనంగా ప్రారంభించిన అర్బన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆవిష్కరించిన స్కిల్ ల్యాబ్స్ కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా తల్లిదండ్రుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో కృషి చేసిన నిష్ణాతులు పాల్గొని విద్యార్థులకు, తల్లి దండ్రులకు విద్యావిధానాల మీద సహేతుకమైన అవగాహనను కల్పించారు. గ్లోబల్ కెరీర్ కౌన్సెలర్ డా॥ మనీష్ జా ప్రసంగిస్తూ వర్తమాన విద్యావ్యవస్థలో విద్యార్థుల సామర్థ్యం తల్లిదండ్రుల అవగాహన అనే అంశంపై వివరణాత్మక సందేశం ఇచ్చారు. మైరా అకాడమీకి చెందిన దేవరాజ్ సుధ మాట్లాడుతూ కౌమార దశలో విద్యార్థుల ఆలోచనా విధానంలో మార్పులు అనే అంశంపై తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాల ఫౌండర్, సి.ఇ.ఓ బండి సురేంద్ర నాయుడు మాట్లాడుతూ "విద్యా విధానంలో వినూత్నమైన మార్పుల కోసమే ఈ పాఠశాలను నెలకొల్పామని తెలిపారు.ఈ కార్య క్రమంలో డైరెక్టర్లు వీరేశం, ప్రియాంక, మౌనిష్ యాదవ్ , బోధనా బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజ



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని బిఆర్ఎస్ పార్టీ విప్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో ద్రోణ చారి స్వామి వారి నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు అంజన్ గౌడ్, మెట్ల శ్రీను, స్థానికులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఐ.ఎఫ్.ఎల్.ఎస్. ఫైనాన్సియల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి 9 వ బ్రాంచ్ ప్రారంభం



జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఐ.ఎఫ్.ఎల్. ఎస్. ఫైనాన్సియల్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి హైదరాబాద్ లోని 9వ బ్రాంచ్ ను బిఆర్ఎస్ పార్ట్ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, కె.యం. గౌరీష్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, మహిళా నాయకురాలు కల్పన అలాగే బిఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, అభిమానులు, యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్ సురేష్, జోనల్ హెడ్ లక్ష్మణరావు, జీడిమెట్ల బ్రాంచ్ మేనేజర్ కళ్యాణ్ వర్మ, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.కే సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : జగద్గిరిగుట్ట ఎస్.ఎస్.కే సమాజ్ వారి నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వెంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్ ఎస్.ఎస్.కే సమాజ్ అధ్యక్షులు హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి దడంకే మాణిక్, వైస్ ప్రెసిడెంట్ రఘు, జాయింట్ సెక్రెటరీ నాగేందర్, ట్రెజరర్ శివకృష్ణ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సేవను గుర్తించండి.. ఆదరించి గెలిపించండి

**- అన్యాలపు నరేష్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పదవి లేకున్నా బాధ్యతగా గ్రామానికి సేవ చేశానని.. గ్రామ అభివృద్ధికి కృషి చేశానని.. చేసిన సేవను గుర్తించి.. తనను ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కుంట్లగూడెం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అన్యాలపు నరేష్ అన్నారు. చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలో నాయకులు, మహిళలతో కలిసి ఆదివారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అన్యాలపు నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందన్నారు. గతంలో సర్పంచ్ గా బరిలోకి దిగానని, ప్రజల ఆశీర్వాదం లభించలేదన్నారు. పార్టీలకతీతంగా పదవితో సంబంధం లేకుండా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజలు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యంగా కోతుల బెడద లేకుండా చేస్తానని, వీధి కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేస్తానని, గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తానని, గ్రామంలో బీటి రోడ్డు వెంట ప్రమాదాలకు కారణమైన మూలమలుపులను సరిచేస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తానని, అవసరమైన చోట్ల సిసి రోడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

### యేసు క్రీస్తు బోధనలు సమాజంలో
## సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయి

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**




జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : యేసు క్రీస్తు బోధనలు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని శాంతి ఆరాధన చర్చ వారి పాస్టర్ సైమన్ రాజు ఆధ్వర్యంలో వైఎంఎస్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, శాంతి సందేశాలను అందిస్తుందన్నారు. అన్ని మతాల మధ్య పరస్పర గౌరవం, సామరస్యమే భారతదేశ ప్రత్యేకత అని, పండుగలు ప్రజల మధ్య ఐక్యతను మరింత బలపరుస్తాయని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ ని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పెద్దలు, క్రైస్తవ సంఘ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓంకార రెడ్డి, క్రాంతి యాదవ్, భండారు వర ప్రసాద్, అరవ సాయి కుమార్, శ్రీశైలం, సామ్రాట్, అల్లు, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




### జీహెచ్ఎంసీ 16వ డివిజన్‌కు
## కుషాయిగూడ పేరును ప్రకటించాలి

*** కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద మహా ధర్నా**

ప్రజాస్ఫూర్తి, కాప్రా : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌కు కుషాయిగూడ అనే పేరును అధికారికంగా ప్రకటించడంతో పాటు, కుషాయిగూడ గ్రామ హక్కుగా ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని 16వ డివిజన్ కుషాయిగూడలోకి మార్చాలని డిమాండ్ చేస్తూ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కుషాయిగూడ బస్‌స్టాప్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ మహా ధర్నాలో కుషాయిగూడకు చెందిన ప్రజలతో పాటు పరిసర కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. కుషాయిగూడ గుర్తింపును దెబ్బతీసే విధంగా ఇటీవల తీసుకుంటున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రజల భావోద్వేగాలను గౌరవించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమానికి నాగార్జున నగర్ కాలనీ, వైష్ణవి ఎన్‌క్లేవ్ కాలనీ, సాయి నగర్ కాలనీ, కృష్ణారెడ్డి నగర్ కాలనీ, హనుమాన్ నగర్ కాలనీ, భాగ్యనగర్ కాలనీ, వీ.ఎన్.రెడ్డి కాలనీ, సోనియా గాంధీ నగర్ కాలనీ, సాయి వెంకట ఎన్‌క్లేవ్, శివ సాయి నగర్ కాలనీ, మీనాక్షి నగర్ కాలనీ, లక్ష్మి నర్సింహా కాలనీ, పద్మావతి కాలనీ, శుభోదయ కాలనీ తదితర కాలనీలకు చెందిన సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.అలాగే కుషాయిగూడకు చెందిన వ్యాపారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, కాంత వ్యాపారులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన వివిధ కాలనీల ప్రతినిధులు మాట్లాడుతూ కుషాయిగూడ అనేది కేవలం ఒక పేరు కాదు.. ఇది చరిత్ర, సంస్కృతి, ప్రజల ఐక్యతకు ప్రతీక. సంవత్సరాలుగా గుర్తింపుతో కొనసాగుతున్న కుషాయిగూడ పేరును మార్చే ప్రయత్నాలు ప్రజల మనోభావాలను తీవ్రంగా గాయపరుస్తున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. కుషాయిగూడ గ్రామ హక్కుగా ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని 16వ డివిజన్ పరిధిలోకి అధికారికంగా మార్చడం న్యాయసమ్మతమైన డిమాండ్ అని, దీనిపై వెంటనే స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.ఈ డిమాండ్లను వెంటనే అమలు చేయకపోతే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ మహా ధర్నాకు మద్దతు తెలిపిన అన్ని కాలనీల సభ్యులకు, వ్యాపార వర్గాలకు, యువతకు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల ఐక్యతతోనే కుషాయిగూడకు న్యాయం సాధ్యమవుతుందని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

### నాణ్యత ప్రమాణాలతో
## నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలి

*** బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని భూదేవి హిల్స్ లో శ్రీ శ్రీ సమయపురం మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను ఆదివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. ఆలయ నిర్మాణం భక్తుల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చేలా అన్ని సౌకర్యాలతో చేపట్టాలని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులు కొనసాగించాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, ఆలయ ధర్మకర్త రామకృష్ణ, కాలనీవాసులు విట్టల్, మల్లా చారి, త్రివేణి, తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, కె.వి.రాజు, శ్రీను, విజయ్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, మహంకాళి, పరశురాం, ప్రభాకర్ మరియు ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## బండారి లేఅవుట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బండారి లేఅవుట్ కాలనీ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. నిజాంపేట్ పెద్దలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, లీడర్ కొలన్ నరసింహారెడ్డి, మేకల వెంకటేష్,కొలన్ జనార్దన్ రెడ్డి, కుమార్ యాదవ్,ఆవుల సురేష్ యాదవ్ కాలనీ ప్రజల సమక్షంలో ఆదివారం కాలనీ అధ్యక్షుడిగా ఎడ్లపల్లి వాసు తో పాటు 11 మంది జనరల్ బాడీ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నిజాంపేట్ గ్రామ పెద్దలు నూతన అసోసియేషన్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపి వారికి తగు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కాలనీ అభివృద్ధికి నిజాంపేట్ గ్రామ పెద్దలందరి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు. మీరు ఎప్పుడు ఇలానే కలిసికట్టుగా ఒకరికొకరు తోడుగా ఎటువంటి భేదాలు లేకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నేతలు



ప్రజా స్ఫూర్తి, ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు నియోజకవర్గం, టేకులపల్లి మండలం లో గట్టిపట్టున్న కాంగ్రెస్ నేతలు: భూక్య దళ్ సింగ్ నాయక్,లక్కీనేని సురేందర్లు కాంగ్రెస్ పార్టీని వీడి, గులాబీ గూటికి చేరారు. ఈ ఇరువురి నేతలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తో ఫోన్లో మాట్లాడించి, వారి సూచనల మేరకు ఈ ఇరువురి నేతలను ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పార్టీ కండవలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు.

## కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

*** బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ గంగా ఎనక్లేవ్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిపుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా కాలనీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీనివాస ప్రధాన కార్యదర్శి హరి కాంత్ లతో పాటు కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాలనీ అభివృద్ధి వైపుగా సంక్షేమ సంఘాలు పనిచేయాలన్నారు. సంక్షేమ సంఘాల సభ్యులు ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు వారధిగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిష్టయ్య, రమేష్, డి.బి.వర్మ, సంయుక్త కోశాధికారి రఘురామా రెడ్డి, బాలాజీ, ట్రెసరర్ జీవన్ రెడ్డి, బంగారు రెడ్డి, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

## దాడులు చేసుకున్న ఇరు వర్గాలపై కేసు



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన ఆదిశేఖర్, ఆది కిషన్, తోట ధర్మేందర్ ఒక గ్రూపుగా, దేశెట్టి చంద్రశేఖర్, కోల కృష్ణ, బొచ్చు ప్రశాంత్ మరో గ్రూపుగా ఏర్పడి దాడి చేసుకోగా వారిపై కేసు నమోదు చేసినట్లు ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల గురించి ఒక గ్రూపు వారు మరో గ్రూప్ వారిని బూతులు తిడుతూ రోడ్డు మీద అందరూ చూస్తుండగానే దాడి చేసుకోగా ఇరువర్గాల పిటిషన్ మేరకు వారిపై కేసు నమోదు చేసి, తాసిల్దార్ ముందు బైండ్ఓవర్ చేశారు.

## సేవను గుర్తించండి.. ఆదరించి గెలిపించండి

*** అన్యాలపు నరేష్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: పదవి లేకున్నా బాధ్యతగా గ్రామానికి సేవ చేశానని.. గ్రామ అభివృద్ధికి కృషి చేశానని.. చేసిన సేవను గుర్తించి.. తనను ఆదరించి ఆశీర్వదిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కుంట్లగూడెం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అన్యాలపు నరేష్ అన్నారు. చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం గ్రామంలో నాయకులు, మహిళలతో కలిసి సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అన్యాలపు నరేష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవాల్సిన బాధ్యత గ్రామ ప్రజలపై ఉందన్నారు. గతంలో సర్పంచ్ గా బరిలోకి దిగానని, ప్రజల ఆశీర్వాదం లభించలేదన్నారు. పార్టీలకతీతంగా పదవితో సంబంధం లేకుండా గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజలు తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యంగా కోతుల బెడద లేకుండా చేస్తానని, వీధి కుక్కల స్వైర విహారానికి అడ్డుకట్ట వేస్తానని, గ్రామానికి వచ్చే బీటీ రోడ్డు వెంట విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తానని, గ్రామంలో బీటి రోడ్డు వెంట ప్రమాదాలకు కారణమైన మూలమలుపులను సరిచేస్తానని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తానని, అవసరమైన చోట్ల సిసి రోడ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ఐతరాజు అభయేందర్ బీఎస్పీ పార్టీ నుంచి సస్పెండ్



చౌటుప్పల్: బీఎస్పీ మునుగోడు నియోజకవర్గ మాజీ ఇన్చార్జ్ ఐతరాజు అభయేందర్ ను బీఎస్పీ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు బిఎస్పి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు తగరం సుభాష్ చంద్రబోస్ తెలిపారు. చౌటుప్పల్ మండలం ఖైతాపురం గ్రామంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థాన్ నారాయణపురం మండలం వావిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఐతరాజు అభయేందర్ బీఎస్పీ పార్టీ పెద్దలకు సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్, టిడిపి పార్టీలతో అనైతిగా పొత్తు పెట్టుకోవడం సబబు కాదన్నారు. పార్టీ రాష్ట్ర కమిటీ, రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జ్ మంచాల శ్రీకాంత్ ఆదేశాల మేరకు ఐతరాజు అభయేందర్ ను క్రమశిక్షణ చర్యల్లో భాగంగా పార్టీ నుంచి సస్పెండ్ చేశామన్నారు. ఇకనుంచి బీఎస్పీ పార్టీకి ఐతరాజు అబియేందేర్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. అదేవిధంగా బీఎస్పీ పార్టీకి బరిలో నిలిచిన అభ్యర్థికి సైతం సంబంధం లేదన్నారు.

# దొంగలను ఓడించి.. ధర్మాన్ని గెలిపించాలి

- * అధికార పార్టీకి ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు అవ్వండి*
- * భూ కబ్జాలు చేసే వారికి ఓటు వేస్తే ఊరినే అమ్మేస్తారు*
- * డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా.. నిజాయితీగా పని చేసే అభ్యర్థులను గెలిపించండి
- * మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి








చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఈ నెల 17వ తేదిన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో భూకబ్జాలకు పాల్పడే దొంగలను ఓడించి ధర్మం వైపు నిలబడి నీతి నిజాయితీతో పని చేసే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చౌటుప్పల్ మండలంలోని మల్కాపురం, కొయ్యలగూడెం, దేవాలమ్మ నాగారం, చిన్న కొండూరు, నేలపట్ల, జై కేసారం, స్వాములవారి లింగోటం, పంతంగి గ్రామాలలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో ఎవ్వరూ బాధపడవద్దని మా అమ్మ పేరు మీద పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కంటి ఆపరేషన్లు చేయించామని, మరికొన్ని రోజుల్లో మునుగోడు నియోజకవర్గం లో ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో నూతన కంటి ఆసుపత్రిని కట్టిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కోట్ల విలువ గల భూములను ఫోర్జరీ సంతకాలు చేసి భూ కబ్జాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కబ్జాదారులపై ఉక్కుపాదం మోపుతుందని అన్నారు. ప్రస్తుతం జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో వాళ్ళు అక్రమంగా సంపాదించిన డబ్బుతో పోటీ చేస్తున్నారని, అటువంటి వారికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వారం రోజులు డబ్బు, మద్యం ఇచ్చే అభ్యర్థుల కన్నా ఐదు సంవత్సరాలు నిజాయితీగా పని చేసే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి వేల కోట్లు దోచుకున్నారని, బిఆర్ఎస్ స్థానిక నాయకులు ఉన్న చోట వారు ఇచ్చే డబ్బులు తీసుకొని కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేయాలన్నారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపురం గ్రామ బిఆర్ఎస్ అభ్యర్థి భూకబ్జా దారుడని, భూకబ్జాలకు పాల్పడే వాళ్ళకి బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ధర్మం వైపు ఉన్నాడని, ఇంకా కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాలు ఉంటుంది కావున కాంగ్రెస్ అభ్యర్థులకు ఓటు వేసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అన్నారు. నిజాయితీగా ప్రజా సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చానని అక్రమ సొమ్ము, అధర్మం వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వుండడని, అతని అనుచరులు కూడా అక్రమం వైపు నిలబడరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీ పక్షపాతి అని, ఎస్ లింగటం గ్రామంలో జనరల్ స్థానంలో బీసీ బిడ్డ భీమిడి ప్రదీప్ జి అభ్యర్థిని నిలబడితే బీఆర్ఎస్ పార్టీ ఓర్వలేక ఓడించేందుకు కుట్రలు పన్నుతున్నారని, భూ కబ్జాదారులతో కుమ్మక్కై ఓడించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. కానీ ప్రదీప్ జి వెంట నేను ఉన్నానని, ఎట్టి పరిస్థితుల్లోనైనా కాంగ్రెస్ అభ్యర్థి గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్, చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, మాజీ సర్పంచ్ వెల్వర్తి యాదగిరి, మాజీ ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ కమిటీ చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి, మల్కాజ్గిరి బాబు, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు ఈడ్దుల మస్తాన్ బాబు, సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్, మాచర్ల ప్రమీల సంతోష్, తీగుల చంద్రయ్య, గంగాపురం వసంత నగేష్, మాధగోని స్వప్న శేఖర్ గౌడ్, భీమిడీ ప్రదీప్ జీ, తూర్పింటి కవిత రవి, నందగిరి పరమేష్, బొమ్మని సాయిరాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అభ్యంతరాలని స్వీకరించి వారికి అర్థమయ్యే రీతీలో వార్డుల విభజన చేపట్టాలి

*** జోనల్ కమిషనర్ కు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు వినతి**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ప్రజల అభ్యంతరాలని స్వీకరించి వారికి అర్థమయ్యే రీతీలో జిహెచ్ఎంసి వార్డుల విభజన చేపట్టాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అన్నారు. సోమవారం కూకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న 20 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లను జిహెచ్ఎంసి లో విలీనం చేశారన్నారు. జిహెచ్ఎంసి లో ఉన్న 150 వార్డుల నుంచి 300 వరకు పెంచారని, వార్డులు విభజించినప్పుడు వార్డుల స్వరూపం మ్యాప్ లు ఇవ్వలేదన్నారు. వార్డులో ఉన్నటువంటి కాలనీల పేర్లు తెలుపుకోవడంతో కాలనీలో ఉన్నటువంటి ఇంటి నంబరు ఎక్కడి నుంచి మొదలై ఎక్కడికి ముగుస్తుందో తెలియక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నియోజకవర్గం బార్డర్లలో ఏ నియోజకవర్గ సంబందించిన బౌండరీస్ కూడా సరిగా తెలపకపోవడం ఇవన్నీ కూడా ప్రజలనీ చాలా అయోమయాన్నికి గురి చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే సుమారుగా 40% ఉన్న జనాభాన్ని జిహెచ్ఎంసి గా ఏర్పాటు చేయడం ఇంత తక్కువ వ్యవధిలో నవంబర్ 25 తేదీన కౌన్సిల్ ఏర్పాటు చేసి గవర్నమెంట్ కి పంపియ్యడం గవర్నమెంట్ అదే రోజు విలీనం చేస్తూ క్యాబినెట్లో నిర్ణయం తీసుకోవడం వెంటనే ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపడం ఆమోదించడం తర్వాత గవర్నమెంట్ 300 డివిజన్లుగా ఏర్పాటు చేయండని జిహెచ్ఎంసిని ఆదేశించడం వెంబడే 300 డివిజన్ల వార్డు హద్దులు చేయడం మొత్తం 15 రోజులలో చేయడం ఆ తర్వాత ఏడు రోజులు మాత్రమే ప్రజలకి అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా ఇవ్వండని ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిహెచ్ఎంసి కమిషనర్ పూర్తిగా ప్రజలకి అర్థమయ్యే రీతిలో తెలియజేసి ఇంకా పది పదిహేను రోజులు సమయం ఇచ్చి సరియైన పద్ధతిలో చేయాల్సిందిగా కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్పల్లి సర్కిల్ కి సంబంధించినటువంటి నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ఆరు డివిజన్లో మూడు డివిజన్లో పేర్లు తప్పులుగా ఉన్నాయన్నారు. మిగిలిన మూడు డివిజన్లో సరిహద్దులు సరిగా చూపించకపోవడం ఒక కాలనీ ప్రజలను మూడు డివిజన్లోకి విభజించడం పక్కనున్నటువంటి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలను ఈ డివిజన్లోకి తీసుకున్నారా లేదా స్పష్టంగా తెలియజేయాలన్నారు. వివేకానంద నగర్ డివిజన్ సంబంధించినటువంటి వార్డు సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గం సంబంధించిన ఇంటి నెంబర్ ను సరిహద్దులుగా చూపించి అ వార్డు ప్రజలను అయోమయానికి గురి చేశారన్నారు. కమల ప్రసాద్ నగర్ డివిజన్ అని మీరు పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో కమల ప్రసాద్ నగర్ అనే కాలనీ లేకపోవడం సరిహద్దులను కూకట్పల్లి నియోజకవర్గానికి సంబంధించినటువంటి ఇంటి నెంబర్ లాగా చూపిస్తూ ప్రజల్ని అయోమయానికి గురి చేశారన్నారు. భాగ్యనగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో భాగ్యనగర్ కాలనీ లేదన్నారు. హైదర్ నగర్ అని పేరు పెట్టి మీరు చూపించిన బౌండరీలో హైదర్ నగర్ అని పేరు లేదన్నారు. ప్రజల అభ్యంతరాలని స్వీకరించి మరొక్కసారి ఇప్పుడున్న వార్డు కార్యాలయంలో కాలనీలా పేర్లు , ఇంటి నెంబర్ల ప్రకారం , మ్యాప్ లను స్పష్టంగా ప్రజలకి చూపించి చేయవలసిందిగా కోరారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అన్నారు. ఖుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ 2 బీహెచ్ కె సముదాయంలో మొదటి బ్లాక్ లబ్ధిదారులు నిర్వహించిన మొక్కలు నాటే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మొక్కలు నాటి, , పచ్చదనాన్ని కాపాడుతూ పెంపొందించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దొంతి మహేష్ ముదిరాజ్. సాదూయాదవ్. సల్మాన్ రాజ్ 1వ బ్లాక్ ప్రెసిడెంట్ నర్సింగ్ రావు , కమిటీ సభ్యులు సతీష్ తదితరులు, అలాగే మహిళలు & 2 బీహెచ్ కె లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దోమల నియంత్రణకు వెంటనే ఫాగింగ్ చేపట్టాలి

*** ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కావలి గణేష్**




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) :దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వాడలలో దోమల నియంత్రణకు వెంటనే ఫాగింగ్ చేపట్టాలని ఉమ్మడి ఖుత్బుల్లాపూర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కమీషనర్ వెంకటేశ్వర్ నాయక్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కావలి మాట్లాడుతూ దోమల విపరీత పెరుగుదల కారణంగా ప్రజలు విష జ్వరాలు, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో తీవ్రంగా బాధపడుతున్నారని తెలిపారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 2 బీహెచ్కె సముదాయంలో ఎస్టీపీ సంపు నిండిపోవడంతో మురుగు నీరు రోడ్లపైకి పారుతుండటంతో దుర్వాసనతో పాటు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకొని ఫాగింగ్ తో పాటు శుభ్రత చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ ఎంపీటీసీ బండారి మహేష్, ఆకుల ప్రేమ్ పటేల్ , దొంతి మహేష్ ముదిరాజ్, లద్దిపీర్ల ఉదయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు

**- ముస్తాబాద్ ఎస్ఐ సిహెచ్.గణేష్**




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: ఈనెల 17న మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికలు ఉదయం 7.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు జరగనున్న సందర్భంగా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగిందని ముస్తాబాద్ ఎ సిహెచ్ గణేష్ తెలిపారు. బి ఎన్ ఎస్ ఎస్ 163 (144 సెక్షన్) అమల్లో ఉండటంతో ఐదుగురికి మించి గుంపులుగా గుమి కూడ రాదని తెలిపారు. ఈ నెల 15 సా.5.00 గంటల నుండి పోలింగ్ ముగిసే వరకు సైలెంట్ పీరియడ్ అమల్లో ఉంటుందనీ, ఈ సమయంలో ప్రచారం, సభలు, ర్యాలీలు, లౌడ్స్పీకర్లు నిషేధమని పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ప్రచారం, అడ్డంకులు ఉండరాదని, 200 మీటర్ల పరిధిలో బూత్లు అనుమతి లేదని, అనుమతితో ఒక్క బూత్ మాత్రమే ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ స్టేషన్లో లేదా 100 మీటర్ల పరిధిలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు నిషేధమని, మద్యం దుకాణాలు ఈ నెల15 న సా.5.00 నుండి 18 ఉదయం.10.00 వరకు మూసివేయబడతాయని, పోలింగ్ కేంద్రంలోకి గుర్తింపు కార్డు మాత్రమే అనుమతించాలని, ఇతర వస్తువులు నిషేధమని, పోలింగ్ అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిషేధమని, ఎన్నికలు శాంతియుతంగా జరగేందుకు ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని కోరారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటా

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్**




జీడిమెట్ల, (ప్రజాస్ఫూర్తి) : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ఆదివారం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల చౌరస్తాలో కుత్బుల్లాపూర్ మండల్ బి.ఎం.ఎస్ యూనియన్ వారి జెండా ను బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రమాద బీమా , సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికే అందేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్, యూనియన్ అధ్యక్షులు వెంకట్ , మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఎంఎస్ నాయకులు శ్రీవాత్సవ, శంకర్, బాలయ్య, శేఖర్, రాజు, కాశయ్య గోవింద్, ఎట్టయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటా సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే, నాగేష్, నరేందర్ రెడ్డి, సమ్మెనేత బాల మల్లేష్, నదీమ్ రాయ్, అనిల్, ఆనంద్ బాబు, బేకు అశోక్, కాలే గణేష్, జయం చారి, చెరుకూరి కృష్ణ, రాజు యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలి



* **కాప్రా సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా...**
* **రెండు గంటలపాటు బైఠాయించి నిరసన తెలిపిన ప్రజలు**

ప్రజాస్ఫూర్తి, కాప్రా : జిహెచ్ఎంసి 16వ వార్డును కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలని కుషాయిగూడ, చర్లపల్లి కాలనీల కుటుంబాలు ముక్తకంఠంతో సర్కిల్ కార్యాలయం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు.సోమవారం ఉదయం కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ ల సంయుక్త ఆధ్వర్యంలో కుషాయిగూడ బస్టాండ్ నుంచి డప్పు చప్పులతో ప్రారంభమైన నిరసన ర్యాలీ ఊరేగింపుగా ఈసీఐఎల్ చౌరస్తా కుషాయిగూడ పోలీస్ స్టేషన్ మీదుగా కాప్రా సర్కిల్ కార్యాలయంకు చేరుకుంది. జిహెచ్ఎంసి అధికారుల, కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మొండి వైఖరి నశించాలి, 16వ డివిజన్ ను కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలని డిమాండ్ చేస్తూ ప్లకార్డు లు చేత పట్టుకొని దాదాపు రెండు గంటల పాటు దిక్కులు పిక్కటిల్లెల నినాదాలు చేస్తూ బైఠాయించారు. ఈ సందర్భంగా ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, చర్లపల్లి కాలనీల సమాఖ్య సిసిఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డిలు మాట్లాడుతూ దశాబ్దాల చరితగల కుషాయిగూడ ప్రాంతం కుషాయిగూడ డిపో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్ స్టేషన్, పారిశ్రామిక వాడ, మేడ్చల్ జిల్లా కోర్టుల సముదాయంను 16వ వార్డును కుషాయిగూడ డివిజన్ గా పేరు మార్చాలని, పద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానమును చేర్చాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ జగన్ బయటకి రావడంతో సమస్త కుషాయిగూడ ప్రజానీకం ఆకాంక్ష అయిన డివిజన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పనగట్ల చక్రపాణి గౌడ్, యాపురం రవి, సారా అనిల్ ముదిరాజ్, సారా వినోద్ ముదిరాజ్, చల్ల ప్రభాకర్, తాళ్ల ఆనంద్ గౌడ్, చిత్తుల కిషోర్, కళ్యాణ్, గణేష్, బాల నరసింహ రమేష్ చౌదరి రాజేష్ శర్మ సోను చౌదరి చల్ల వెంకటేష్, చందా సంతోష్ అశోక్ కుమార్ గుప్తా, చెన్నోజు భాస్కర్ వాసు కిషోర్ రాగిరి సాకేత్ చంద్రమౌళి దయానంద్ సురేష్ గుప్తా, హరి నాయక్, సంపత్, కాసుల సురేష్ గౌడ్, శంకర్, లడ్డు, కొండగళ్ల అశోక్, బత్తుల రాజిరెడ్డి, శివలింగం, షాబాద్ దామోదర్ రెడ్డి, సత్యనారాయణ, జై, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన సరికాదు: తలసాని

హైదరాబాద్: జీహెచ్ఎంసీ వార్డుల పునర్విభజన ముసాయిదాపై భారత రాష్ట్ర సమితి అభ్యంతరాలు వ్యక్తం చేసింది. కొత్త డివిజన్ల ఏర్పాటు, వార్డుల విభజన ముసాయిదాలో లోపాలు ఉన్నాయంటూ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతృత్వంలో పలువురు పార్టీ నేతలు జీహెచ్ఎంసీ కార్యాలయానికి వెళ్లి.. కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. డివిజన్ల పునర్విభజనలో తప్పిదాలను సరి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తలసాని మీడియాతో మాట్లాడుతూ.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన గందరగోళంగా చేశారని విమర్శించారు. డివిజన్ల పునర్విభజనలో తొందరపాటు ఎందుకని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను



సంప్రదించకుండా డివిజన్లు విభజించడం తప్పు అని అన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**: సీతక్క**

హైదరాబాద్: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు



తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు. మొదటి నుంచే ఈ పథకం నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఇష్టం లేదని, అందుకే దశలవారీగా బలహీనపరిచే కుట్రలకు తెరలేపుతోందని విమర్శించారు.



## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్

హైదరాబాద్: జీహెచ్ఎంసీలోని డివిజన్ల పెంపును సవాల్ చేస్తూ వినయ్‌కుమార్ అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని ఉన్నత న్యాయస్థానాన్ని కోరారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని పిటిషనర్ కోరారు. అనంతరం పిటిషన్‌పై విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

## డివిజన్ల పునర్విభజన..
## GHMC మేయర్‌తో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల భేటీ




హైదరాబాద్: జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మితో నగరానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు సమావేశమయ్యారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి కార్పొరేటర్లు మేయర్‌ను కలిశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనపై ఆమెతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడుతూ డివిజన్ల సరిహద్దులపై మార్కింగ్ చేసి వినతి పత్రం అందజేశామని తెలిపారు. ఏ ప్రాతిపదికన డివిజన్ల పునర్విభజన చేశారో చెప్పాలని కోరామన్నారు. బృహత్ హైదరాబాద్‌లో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యాయి. కొన్నిచోట్ల హద్దులు, కొత్త డివిజన్లపై జీహెచ్ఎంసీకి అభ్యంతరాలు, ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్పొరేటర్లు జీహెచ్ఎంసీ మేయర్‌ను కలిశారు.

## తీవ్ర స్థాయికి చలి..
## రేపు ఉదయం దట్టమైన పొగమంచు



తెలంగాణలో చలి తీవ్ర స్థాయికి చేరుకుంది. రేపు అనేక ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. ముఖ్యంగా దక్షిణ, తూర్పు, మధ్య తెలంగాణ జిల్లాల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని, ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వేకువజామున ప్రయాణాలు చేసేవారు, ముఖ్యంగా హైవేలపై వాహనాల్లో ప్రయాణించేవారు మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కోల్డ్ వేవ్ కొనసాగుతుందని, మధ్య రాత్రి నుంచి పూర్తిగా తెల్లవారే వరకు ప్రజలు ఇళ్లలోనే ఉండాలని, అవసరం అయితే తప్ప బయటికి రావొద్దని హెచ్చరించారు.

## కూకటివేళ్లతో పెకులుతున్నాయి: KTR

అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని పేర్కొన్నారు. రెండో దశ పంచాయతీ ఎన్నికల్లోనూ అద్వితీయ ఫలితాలు సాధించిన గులాబీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లోనూ సత్తాచాటిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే



నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్‌కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజాక్షేత్రంలో కూకటివేళ్లతో పెకిలిస్తున్నాయని తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతకన్నా ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్‌రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపెట్టులాంటివని పేర్కొన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవకపోవడం, పల్లెపల్లెనా అధికార పార్టీపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహానికి స్పష్టమైన సంకేతమని వెల్లడించారు. కాంగ్రెస్ అంటే అభయహస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలిపోయిందని.. అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని పేర్కొన్నారు. గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని.. కష్టకాలంలో బీఆర్ఎస్ వెన్నంటి నిలిచిన ప్రతిఒక్కరి ఉజ్వల రాజకీయ భవిష్యత్తుకు తప్పకుండా బంగారు బాటలు వేస్తుందని హామీ ఇచ్చారు.

# మరో వివాదంలో బిహార్ సీఎం.. మహిళ హిజాబ్ లాగిన నీతీశ్

పట్నా: బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. పట్నాలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ఓ మహిళ హిజాబ్‌ను లాగారు. దీనికి సంబంధించి వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఇది ఆయన మానసిక చర్యను తెలియజేస్తోందంటూ కాంగ్రెస్, ఆర్జేడీ విమర్శలు గుప్పిస్తున్నాయి. పట్నాలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఓ వైద్యురాలికి ఆయుష్ సర్టిఫికెట్‌ను నీతీశ్ తన చేతులమీదుగా అందజేశారు. సర్టిఫికెట్‌ను చేతికిచ్చిన ఆయన.. డాక్టర్ ముఖంపై ఉన్న హిజాబ్‌ను కొంతమేర తొలగించారు. సీఎం చర్యకు మహిళ స్పందించనప్పటికీ.. నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయారు. అదే స్టేజీపై ఉన్న కొందరు నవ్వుతూ కనిపించారు. అక్కడే ఉన్న డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి మాత్రం సీఎంను ఆపే ప్రయత్నం చేయడం వీడియోలో కనిపించింది. సీఎం చర్యను కాంగ్రెస్ తీవ్రస్థాయిలో దుయ్యబట్టింది. నీతీశ్‌కు పూర్తిగా మతిభ్రమించినట్లు ఉందంటూ




తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. మహిళల పట్ల జేడీయూ భాజపా సంకీర్ణ ప్రభుత్వ వైఖరి ఏంటో ఈ ఉదంతం తెలియజేస్తోందంటూ ఆర్జేడీ అధికార ప్రతినిధి ఎజాజ్ అహ్మద్ పేర్కొన్నారు. బిహార్ ఎన్నికల సమయంలోనూ నీతీశ్ ఇలానే.. ఓ మహిళ మెడలో పూలదండ వేయడం వివాదాస్పదమైంది. దీంతో ఆయన మానసిక పరిస్థితి సరిగా లేదంటూ విమర్శలు ఎక్కుపెట్టాయి.

## సంపన్న కార్పొరేషన్‌కు ఓట్ల పండగ..
## జనవరిలో ముంబయి స్థానిక ఎన్నికలు

ముంబయిలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న పోలింగ్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే 32 జిల్లా కౌన్సిళ్లు, 336 పంచాయతీ సమితులకు ఒకే విడతలో ఓటింగ్ జరగనుంది. తర్వాత రోజు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు వెల్లడించింది. బీఎంసీతో పాటు పుణె, ఠాణె వంటి ప్రధాన జిల్లాలకు జరగనున్న ఈ స్థానిక ఎన్నికలను రాజకీయ పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తుంటాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ప్రజల మూడ్‌ను



ఇవి తెలియజేస్తుంటాయని భావిస్తుంటారు. ఉద్ధవ్ ఠాక్రే శివసేన, కాంగ్రెస్ రాజకీయ భవిష్యత్‌ను ఇవి నిర్ణయిస్తాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. బీఎంసీ దేశంలోనే అతి పెద్ద కార్పొరేషన్.. బడ్జెట్ పరంగా ఆసియాలోనే అతి పెద్దది. దేశంలోని పలు రాష్ట్రాల బడ్జెట్ విలువ కూడా ఈ స్థాయిలో ఉండదు. ముంబయి , పుణె, ఠాణె జిల్లాల్లో స్థానిక ఎన్నికలు 2022 నుంచి పెండింగ్‌లో ఉన్నాయి. ఓబీసీ రిజర్వేషన్లు, వార్డుల పునర్విభజనకు సంబంధించి నెలకొన్న వివాదాల కారణంగా ఈ ఎన్నికలు వాయిదా పడ్డాయి. పెండింగ్‌లో ఉన్న ఈ ఎన్నికలను జనవరి 31లోగా నిర్వహించాలని సుప్రీంకోర్టు డెడ్‌లైన్ విధించింది. ఈ క్రమంలోనే తాజా ప్రకటన వచ్చింది.

## పహల్గాం ఉగ్రదాడి కేసులో ఎన్ఐఏ ఛార్జిషీట్ దాఖలు

పహల్గాం ఉగ్రదాడి కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 1,597 పేజీల ఈ అభియోగ పత్రంలో ఏడుగురు నిందితుల పేర్లను పేర్కొంది. ఘటన జరిగిన దాదాపు ఎనిమిది నెలలకు జమ్మూలోని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టులో దీన్ని దాఖలు చేసింది. పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కుట్ర, నిందితుల పాత్రలు, సాక్ష్యాలను వివరిస్తూ ఈ ఛార్జిషీట్‌ను రూపొందించింది. పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా (ఎల్ఈటీ), దాని అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్) ఈ దాడికి



కుట్రపన్ని, అమలు చేసినట్లు ఎన్ఐఏ తన ఛార్జిషీట్‌లో పేర్కొంది. పాక్‌కు చెందిన సాజిద్ జాట్ అనే హ్యాండ్లర్ పేరును చేర్చింది. ముగ్గురు పాకిస్థానీ ఉగ్రవాదులు.. ఫైజల్ జాట్ ఎలియాస్ సులేమాన్ షా, హబీబ్ తాహిర్ ఎలియాస్ జిబ్రాన్, హమ్జా అఫ్గానీలు 'ఆపరేషన్ మహాదేవ్'లో హతమైనట్లు తెలిపింది. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించిన పర్వైజ్ అహ్మద్, బషీర్ అహ్మద్ జోథర్‌ల పేర్లను పొందుపర్చింది. దాదాపు ఎనిమిది నెలల పాటు సమగ్ర శాస్త్రీయ దర్యాప్తు నిర్వహించిన ఎన్ఐఏ.. ఈ కేసులో పాకిస్థాన్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్ పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్ లోయ వద్ద ఉగ్రవాదులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. అతి సమీపం నుంచి కాల్పులు జరిపి 26 మంది ప్రాణాలు తీశారు. అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' నిర్వహించింది. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టింది.

## పిల్లలకు డైపర్ బాధలు తప్పేలా.. విద్యార్థిని 'ఈమ్యాట్' ఆవిష్కరణ!

ఇటీవల కాలంలో చిన్నారుల్లో డైపర్ల వినియోగం పెరిగింది. ఈ విషయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల్లో దద్దుర్లు, ఇతర ఇన్‌ఫెక్షన్ సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతుంటారు. ఈ క్రమంలోనే అస్సాంకు చెందిన ఓ విద్యార్థిని తన ఆవిష్కరణతో ఓ ప్రత్యామ్నాయ మార్గం చూపారు. ఇటీవల ఎన్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. అస్సాం తరఫున సోనిత్‌పూర్ జిల్లాకు చెందిన ఏడో తరగతి విద్యార్థిని హర్షిక ఆలమ్మయాన్ పాల్గొన్నారు. చిన్నారులకు డైపర్ వేయాల్సిన




బాధ తప్పించేలా రూపొందించిన 'ఈమ్యాట్' పరికరాన్ని ప్రదర్శించారు. ఇది సెన్సార్ల సాయంతో పనిచేస్తుంది. దీన్ని పిల్లల పరుపు కింద పర్చాలి. వారు మల, మూత్ర విసర్జన చేసినప్పుడు.. తేమను గ్రహించి వెంటనే శబ్దం లేదా వైబ్రేషన్స్‌తో అక్కడున్నవారిని అప్రమత్తం చేస్తుంది. దీంతో వెంటనే శుభ్రత చర్యలు చేపట్టొచ్చు. ఈ మ్యాట్ సురక్షితమని, పునర్వినియోగించొచ్చని విద్యార్థిని చెప్పారు. సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వాహకులను ఈ ప్రాజెక్టు ఆకట్టుకుంది. దీనికి గుర్తింపుగా ఆమె పతకం, ధ్రువపత్రం అందుకున్నారు. ఈ ఎగ్జిబిషన్‌పై విడుదల చేసిన పుస్తకంలో మొదటి పేజీల్లో ఆమె ఆవిష్కరణకు చోటుదక్కింది.

## 'ఓట్ల చోరీ' అంశంతో.. 'ఇండియా' కూటమికి సంబంధం లేదు: ఒమర్ అబ్దుల్లా

ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. "ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశించుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా!" అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్...గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే



ఆయన ఈమేరకు స్పందించారు. 'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసామార్గంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

## దేవుడికి విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలా?: సుప్రీంకోర్టు

ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లోని ఓ ఆలయంలో దర్శన వేళల్లో మార్పు కేసు విచారణలో భాగంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళలు, పూజా విధానాల్లో మార్పులను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం భక్తుల నుంచి డబ్బులు తీసుకుని ప్రత్యేక పూజలు చేయడంపై అసహనం వ్యక్తం చేసింది. ఈ కేసులో దర్యాప్తునకు ఉన్నత స్థాయి ఆలయ నిర్వహణ కమిటీని నియమించింది. బాంకే బిహారీజీ ఆలయంలో దర్శన వేళల్లోనే కాకుండా.. పలు మతపరమైన పూజా విధానాల్లోను మార్పులు చేస్తున్నట్లు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్, న్యాయవాది తన్వి దూబే అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వస్తున్న సంప్రదాయం ప్రకారం దేవుడికి విశ్రాంతి వేళలు ఉంటాయని.. కానీ ఆ సమయంలోనూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు. దీనిపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఆలయ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దేవతలకు విశ్రాంతినివ్వకుండా ప్రత్యేక పూజలు చేయాల్సిన అవసరమేంటని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఆచారం ప్రకారం



వస్తున్న పవిత్రమైన ఆలయ నియమాలను, సమయాలను పాటించాలని ఆలయ అధికారులను ఆదేశించింది. ఆలయ నిర్వహణ కమిటీతో సహా సంబంధిత పార్టీలకు నోటీసులు ఇవ్వాలని దర్యాప్తు కమిటీని ఆదేశించింది. ఈ కేసు విచారణను జనవరి మొదటి వారానికి వాయిదా వేసింది. ఆలయ నిర్వహణ కమిటీ, రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

## కోల్‌కతాలో మెస్సి పర్యటన గందరగోళం కేసు: మరో ఇద్దరు అరెస్ట్



'గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి శనివారం కోల్‌కతాలో నిర్వహించిన ఈవెంట్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఆ సమయంలో స్టేడియంలో ఉద్రిక్తత నెలకొన్న ఘటనలో పోలీసులు సోమవారం ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. స్టేడియంలోని కుర్చీలను ధ్వంసం చేసి, గందరగోళం సృష్టించినందుకుగాను శుభోప్రతిమ్, గౌరబ్ బసు అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం ఐదుగురిని అరెస్టు చేయగా..ఆరుగురు ఈవెంట్ మేనేజర్లకు నోటీసులిచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై పూర్తి నివేదికను మరో 15 రోజుల్లో ప్రభుత్వానికి అందజేస్తామని దర్యాప్తు అధికారులు పేర్కొన్నారు. మరోవైపు ఇప్పటికే ఈ కేసులో అరెస్టైన ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను స్థానిక కోర్టు.. 14 రోజుల పోలీస్ కస్టడీకి ఆదివారం అనుమతించింది. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. కాగా ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న మెస్సి నేడు దిల్లీలో పర్యటించనున్నాడు. అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) మాజీ అధ్యక్షుడు, ఎన్‌సీపీ పార్లమెంటు సభ్యుడు ప్రఫుల్ పటేల్ ఇంట్లో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేదిలను మెస్సి కలవనున్నాడు. మధ్యాహ్నం 3.30 గంటలకు ఫిరోజ్ షా కోట్లా మైదానంలో ప్రారంభమయ్యే కార్యక్రమంలో ఆయన పాల్గొంటాడు.

## గంగమ్మ నెత్తిన 'కనిపించని శత్రువు'..
# భయపెడుతోన్న అమెరికా అణు డివైజ్..!

హిమాలయ శిఖరంపై కొన్ని దశాబ్దాల క్రితం సమాధైన ఓ 'అణు రహస్యం' మళ్లీ భయాన్ని రేకెత్తిస్తోంది. నందా దేవి పర్వత శిఖరాన 60 ఏళ్ల క్రితం వదిలేసి వెళ్లిపోయిన అణు ధార్మిక పరికరం.. గంగా నదికి ముప్పుగా మారింది. దీనిపై భాజపా ఎంపీ నిషికాంత్ దూబే చేసిన పోస్ట్‌తో ఈ విషయం తెరపైకి వచ్చింది. ఇంతకీ ఏంటా రహస్యం? ఎందుకీ ఆందోళన..?



**చైనాపై నిఘా కోసం..**

1960ల్లో ప్రచ్ఛన్న యుద్ధం సమయంలో చైనా ప్రారంభించిన అణు కార్యక్రమంపై పెద్ద ఎత్తున ఆందోళనలు వ్యక్తమయ్యాయి. దీంతో డ్రాగన్‌పై నిఘా పెట్టేందుకు అమెరికా సీఐఏ, భారత ఇంటెలిజెన్స్ బ్యూరో ఓ కోవర్ట్ మిషన్‌ను చేపట్టాయి. అందులో భాగంగా భారత్‌లో రెండో అత్యంత ఎత్తయిన నందా దేవి శిఖరంపై అణు ధార్మికత కలిగిన వినికిడి పరికరాన్ని అమర్చేందుకు ప్రయత్నాలు చేశాయి. ఈ పరికరం రేడియో ఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ ఆధారంగా పనిచేస్తుంది. దీనికి కిలోల కొద్దీ ప్లుటోనియం అవసరం. సరిహద్దు వెంబడి చైనా క్షిపణి, అణు పరీక్షలపై నిఘా ఉంచే సెన్సార్లకు ఇది శక్తినిస్తుంది. ఈ పరికరాన్ని నందాదేవి శిఖరంపైకి తీసుకెళ్లేందుకు భారత నేవీకి చెందిన ఓ ఉన్నతాధికారి నేతృత్వంలోని బృందం, అమెరికా బృందంతో కలిసి పనిచేసింది. వీరంతా కలిసి ఈ శిఖరం నాలుగో క్యాంప్ వరకు ఆర్‌టీజీ జనరేటర్, యాంటెనా, ఏడు ప్లుటోనియం క్యాప్సుల్స్, రెండు ట్రాన్స్‌రిసీవర్ సెట్లను తీసుకెళ్లారు. అక్కడి నుంచి షేర్పాల సాయంతో శిఖరంపైకి తీసుకెళ్లాలనుకున్నారు. అయితే, మంచు తుపాను కారణంగా వాతావరణం అనుకూలించకపోవడంతో నాలుగో క్యాంప్ వద్ద పరికరాలను ఉంచి నాడు ఈ బృందాలు వెనుదిరిగాయి. ఆ మరుసటి ఏడాది భారత బృందం తిరిగి అక్కడకు వెళ్లి చూడగా.. ఆ పరికరం కనిపించలేదు. మంచు తుపానులో అది కొట్టుకుపోయి ఉండటమో లేదా మంచులో కూరుకుపోయి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ శిఖర ప్రాంతంలో న్యూట్రాన్ డిటెక్టర్లతో గాలించినా.. ప్లుటోనియం జాడ దొరకలేదు. అప్పటి నుంచి ఈ డివైజ్ మిస్టరీగానే మిగిలిపోయింది. ఈ పరికరంలోని ప్లుటోనియం పీయూ 239.. నాగసాకిపై ప్రయోగించిన అణుబాంబులో ఉపయోగించిన ప్లుటోనియంలో మూడోవంతుకు సమానమని చెబుతారు.

**ఏంటీ ఆర్‌టీజీ..**

రేడియోఐసోటోప్ థర్మోఎలక్ట్రిక్ జనరేటర్ అనేది రేడియోధార్మిక పదార్థం నుంచి వెలువడే వేడిని ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేసే పరికరం. దీన్ని సాధారణంగా అంతరిక్ష ప్రయోగాలు లేదా సోలార్ పవర్ పనిచేయని మారుమూల ప్రాంతాల్లో విద్యుత్ ఉత్పత్తికి వినియోగిస్తారు. ఇది చాలా శక్తిమంతమైనది. కొన్ని దశాబ్దాల పాటు విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంటుంది.




# మీరు సొంత ఆలోచన లేకుండా.. దురాశతో ఉంటే

## : హెచ్చరించిన వారెన్ బఫెట్

ప్రపంచ ప్రఖ్యాత మదుపరి వారెన్ బఫెట్ పెట్టుబడి సూత్రాలు ఎప్పుడూ ఆచరణీయమే. స్టాక్ మార్కెట్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నవారిని ఉద్దేశించి ఆయన చేసిన సూచనలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అవేమిటంటే..?

**మన నైపుణ్యాలను మనం గుర్తుపెట్టుకోవాలి..** పెట్టుబడులు పెట్టడానికి ముందు తొలుత మన నైపుణ్యాలను మనం గుర్తుపెట్టుకోవాలి. స్వీయ అవగాహన, వాస్తవికతతో వ్యవహరించాలి. అర్థం చేసుకున్నదానిపై స్పష్టత ఉండాలి. దాంతో పాటు తెలియని దాని గురించి తెలుసుకోవాలి. ఆ క్రమంలో ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదు.

**దురాశ ఉండకూడదు..** దురాశ పనికిరాదు. అదుపులేని ఆ ప్రవర్తన దీర్ఘకాలిక రాబడులకు ప్రధాన శత్రువు అవుతుంది. దురాశతో ఉంటే.. అది ప్రమాదమే. వెనువెంటనే లాభాలు రావాలని ఆరాటపడేవారిలో హేతుబద్ధంగా



నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం సన్నగిల్లిపోతుంది. సొంత ఆలోచన ఉండాలి.. మదుపు చేయడం అనేది క్లిష్టమైన ప్రక్రియ కాదు. అయితే దానికి క్షమశిక్షణ అత్యంత అవసరం. సమాజంలో ప్రబలంగా వినిపించే అభిప్రాయాల ఊబిలో పడకుండా.. మనకంటూ సొంత అలోచన ఉండాలి. ఇక, తన పెట్టుబడి వ్యూహాల వెనక బెంజమిన్ గ్రాహమ్ ప్రభావం ఉందని వారెన్ బఫెట్ వెల్లడించారు. దశాబ్దాలుగా మార్కెట్ ఎన్నో మార్పులకు లోనైన తర్వాత కూడా గ్రాహమ్ పాఠాలు తిరుగులేనివని చెప్పారు. స్టాక్స్‌ను ఒక వ్యాపారంగా భావించి, ఏది రాణిస్తుందో గుర్తించాలి. ఈ క్రమంలో ఊహించని నష్టాల నుంచి బయటపడేలా బఫరింగ్ ఉండాలి. దానినే మార్జిన్ ఆఫ్ సేఫ్టీ అంటారు. ఈ బెంజమిన్ అమెరికా ఆర్థికవేత్త, ఫైనాన్షియల్ ఇన్వెస్టర్.

# సేమ్ డిజైన్‌తో మోటో ఎడ్జ్ సిరీస్‌లో కొత్త ఫోన్..

## ధర, ఇతర ఫీచర్లు ఇవే!



ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ మోటోరొలా తన ఎడ్జ్ సిరీస్‌లో సరికొత్త స్మార్ట్‌ఫోన్‌ను తీసుకొచ్చింది. ఎడ్జ్ 70 పేరిట దీన్ని లాంచ్ చేసింది. పాత ఎడ్జ్ ఫోన్ల మాదిరిగానే అదే డిజైన్‌తో కొత్త ఫోన్‌ను తీసుకొచ్చింది. 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో తీసుకురావడం గమనార్హం. ఇతర స్పెసిఫికేషన్లు, ధర వివరాలు ఇప్పుడు చూద్దాం.. మోటో ఎడ్జ్ 70 ఆండ్రాయిడ్ 16తో కూడిన హెలో యూఐతో వస్తోంది. మూడు ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, నాలుగేళ్ల పాటు సెక్యూరిటీ అప్‌డేట్స్ లభిస్తాయి. ఇందులో 6.7 అంగుళాల 1.5K అమోలెడ్ డిస్‌ప్లే ఇచ్చారు. 5.99 ఎంఎం మందంతో స్లిమ్ డిజైన్‌లో తీసుకొచ్చారు. 120Hz రిఫ్రెష్ రేటు, 4500 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ వంటివి ఉన్నాయి. గొరిల్లా గ్లాస్ 7ఐ ప్రొటెక్షన్‌తో వస్తోంది. ఐపీ 68+ ఐపీ 69 రేటింగ్ ఉన్నాయి. మిలటరీ గ్రేడ్ డ్యూరబిలిటీ సర్టిఫికేషన్‌తో వస్తోంది. ఇందులో స్నాప్‌డ్రాగన్ 7 జనరేషన్ 4 చిప్‌సెట్‌ను అమర్చారు. నెక్స్ట్ మూవ్, క్యాచ్ మీ అప్ 2.0, పే అటెన్షన్, రిమెంబర్ దిస్+ రీకాల్, కో పైలట్ వంటి ఏఐ ఫీచర్లు ఉన్నాయి. వెనుక వైపు ఓఐఎస్‌తో కూడిన 50 ఎంపీ ప్రధాన కెమెరా, 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్, త్రీ ఇన్ వన్ లైట్ సెన్సర్ అమర్చారు. ముందువైపు 50 ఎంపీ సెల్ఫీ కెమెరా ఉంది. 5000 ఎంఏహెచ్ సిలికాన్ కార్బన్ బ్యాటరీ ఉంది. ఈ ఫోన్ 68W వైర్డ్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు, 15W వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది.

ఇక ధర విషయానికొస్తే.. ఈ ఫోన్‌ను కేవలం సింగిల్ వేరియంట్‌లో కంపెనీ తీసుకొచ్చింది. 8జీబీ+ 256జీబీ వేరియంట్ ధరను రూ.29,999గా కంపెనీ నిర్ణయించింది. ఎంపిక చేసిన బ్యాంకు కార్డులతో కొనుగోలు చేస్తే వెయ్యి రూపాయలు డిస్కౌంట్ లభిస్తుంది. డిసెంబర్ 23 నుంచి ఫ్లిప్‌కార్ట్, మోటోరొలా ఇండియా ఆన్‌లైన్ స్టోర్, రిటైల్ ఆఫ్‌లైన్ స్టోర్లలో లభిస్తుంది. ప్యాంటోన్ బ్రాంజ్ గ్రీన్, ప్యాంటోన్ గ్యాడ్జెట్ గ్రే, ప్యాంటోన్ లిల్లీ ప్యాడ్ రంగుల్లో లభ్యమవుతుంది.

# బీమా రంగంలోకి 100శాతం ఎఫ్‌డీఐ

## : బిల్లు సిద్ధం చేసిన కేంద్రం

దిల్లీ: బీమా రంగంలోకి 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) తీసుకువచ్చేందుకు కేంద్రం బిల్లును సిద్ధం చేసింది. దీనికి సంబంధించిన బిల్లు ప్రతులను తాజాగా లోక్‌సభలో సభ్యులకు పంచినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ రంగంలోకి ఎఫ్‌డీఐల పరిమితిని ప్రస్తుత 74 శాతం నుంచి 100 శాతానికి పెంచే బిల్లుకు గతవారం కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ఈనెల 19తో ముగియనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే 'సబ్‌కా బీమా సబ్‌కీ రక్షా (బీమా చట్టాల సవరణ) చట్టం', 2025 పేరుతో ఈ బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనికింద ఇన్సూరెన్స్ యాక్ట్ (1938), ఇన్సూరెన్స్ కార్పొరేషన్ యాక్ట్ (1956), ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ యాక్ట్ (1999)ను సవరించనుంది. ఈ రంగంలో వృద్ధి సాధించడంతో పాటు పాలసీదారులకు మరింత మెరుగైన రక్షణ కల్పించేందుకు దీన్ని తీసుకొస్తున్నారు. 2047 నాటికి దేశంలో అందరికీ



బీమా రక్షణ ఉండాలనే లక్ష్యాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు బీమా చట్టంలో మార్పులు అవసరమన్నది ప్రభుత్వ ఆలోచన. దీనివల్ల మార్కెట్లోకి కొత్త సంస్థలు వచ్చి, బీమా విస్తృతి పెరుగుతుందని భావిస్తోంది. ఇప్పటివరకు బీమా రంగంలోకి ఎఫ్‌డీఐ రూపంలో రూ.82,000 కోట్లు వచ్చాయి.

# భారత ఆటగాళ్లంతా విజయ్ హజారే ట్రోఫీలో ఆడాలి: బీసీసీఐ

డిసెంబరు 24నుంచి విజయ్‌హజారే ట్రోఫీ ప్రారంభంకానుండటంతో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత జాతీయ జట్టు ఆటగాళ్లందరూ ఈ టోర్నీలో కనీసం రెండు మ్యాచ్‌లు ఆడాలని ఆదేశించింది. దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఐదు టీ20ల సిరీస్ డిసెంబర్ 19న ముగియనుంది. మళ్లీ జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో భారత్ మూడు వన్డేల సిరీస్‌లో తలపడనుంది. ఈ మూడు వారాల విరామంలో భారత సీనియర్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బోర్డు (BCCI) కోరుకుంటోంది. విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉండాలని ప్లేయర్లకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని జాతీయ సెలక్షన్ కమిటీ ఆదేశాలు జారీ చేసింది. దేశవాళీ క్రికెట్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. స్టార్ బ్యాటర్లు విరాట్ కోహ్లీ, రోహిత్



శర్మ ఇప్పటికే విజయ్ హజారే ట్రోఫీకి అందుబాటులో ఉంటామని ఆయా జట్లకు సమాచారం ఇచ్చారు. 'డిసెంబర్ 24 నుంచి న్యూజిలాండ్‌తో వన్డే సిరీస్ మొదలయ్యేనాటికి విజయ్ హజారే ట్రోఫీలో ఒక్కో జట్టు ఆరు మ్యాచ్‌లు ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. ఏ రెండు మ్యాచ్‌లు ఆడాలనుకునేది ఆటగాళ్లు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్రాల క్రికెట్ సంఘాలు నిర్ణయించుకోవాలి. ఈ ట్రోఫీలో ఆడటం ఐచ్ఛికం కాదని, కచ్చితంగా ఆడాలని ఆటగాళ్లకు చెప్పాం' అని బీసీసీఐ సీనియర్ అధికారి పీటీఐతో అన్నారు. ఎవరైనా ఆటగాడు ఫిట్‌గా లేదని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రకటిస్తే సదరు ప్లేయర్‌కు మినహాయింపు ఉంటుంది.




# మెస్సికి స్పెషల్ గిఫ్ట్.. టీ20 ప్రపంచకప్ 2026 టికెట్ ఇచ్చిన జై షా

భారత పర్యటనలో ఉన్న ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి సోమవారం దిల్లీలో సందడి చేశాడు. అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ స్టార్ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఐసీసీ ఛైర్మన్ జై షా.. మెస్సిని కలిసి భారత క్రికెట్ జట్టు జెర్సీలను, బ్యాట్‌ను బహుకరించాడు. వచ్చే ఏడాది జరగనున్న టీ20 ప్రపంచ కప్ లో భారత్ తొలి మ్యాచ్‌లో యూఎస్‌ఏతో తలపడనుంది. ఫిబ్రవరి 7న వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు రావాలని మెస్సిని జై షా కోరాడు. ఈ మేరకు మ్యాచ్‌కు సంబంధించిన టికెట్‌ను మెస్సికి అందించాడు. ఈ కార్యక్రమానికి దిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ హాజరయ్యారు.




*** అప్పడే టీ20 ప్రపంచ కప్ జట్టు ప్రకటన!**

టీ20 ప్రపంచ కప్ కంటే ముందు న్యూజిలాండ్‌తో భారత్ ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 21 నుంచి ఈ సిరీస్ ప్రారంభంకానుంది. టీ20 వరల్డ్ కప్ జట్ల ప్రకటన కోసం ఐసీసీ డెడ్‌లైన్ విధించడంతో కివీస్‌తో సిరీస్‌కు ప్రకటించిన జట్టునే ప్రపంచ కప్ కోసం ఎంపిక చేసే అవకాశమున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి.

# వైభవ్ సూర్యవంశీని కట్టడి చేసేందుకు మా వద్ద వ్యూహాలున్నాయి

## : మలేసియా కెప్టెన్ డియాజ్

భారత క్రికెట్‌లో యంగ్ సెన్సేషన్‌గా మారిన 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఏసీసీ పురుషుల అండర్19 ఆసియా కప్ భారత్ జట్టులో కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. యూఏఈతో జరిగిన తొలి మ్యాచ్‌లో 95 బంతుల్లోనే 171 పరుగులు సాధించాడు. అందులో 14 సిక్సులు, 9 ఫోర్లు ఉండటం విశేషం. అయితే, టోర్నీలో రెండో మ్యాచ్ పాకిస్థాన్‌తో జరగ్గా బ్యాటింగ్‌లో విఫలమయ్యాడు. కేవలం 5 పరుగులకే వెనుదిరిగాడు. మూడో మ్యాచ్ మంగళవారం మలేసియాతో జరగనుంది. ఈ సందర్భంగా సూర్యవంశీని పాకిస్థాన్‌లాగే తామూ కట్టడి చేస్తామని ఆ జట్టు కెప్టెన్ డియాజ్ పాట్రో ధీమా వ్యక్తం చేశాడు. వైభవ్ కోసం తమ వద్ద ప్రణాళికలు ఉన్నాయని చెప్పాడు. "వైభవ్ సూర్యవంశీ భారత్ క్రికెట్‌లో ఎదుగుతోన్న గొప్ప క్రికెట్ స్టార్. అతడితో ఆడేందుకు మేం ఆత్రుతగా ఉన్నాం. వైభవ్‌ను కట్టడి చేసేందుకు మా వద్ద వ్యూహాలున్నాయి. ఈ మెగా టోర్నీ విషయానికొస్తే.. మేం ఈ టోర్నీలో ఆడటం చాలా గొప్ప విషయం. ఇక్కడ ఆడేందుకు మా జట్టు



కఠిన శిక్షణ తీసుకుంది. అనంతరం మాకు పెద్దగా సమయం లభించలేదు. అయినా.. అత్యుత్తమ శిక్షణ, నైపుణ్యాలు పొందాం. భారత్‌తో మ్యాచ్ ఆడేందుకు ఎదురుచూస్తున్నాం" అని డియాజ్ తెలిపాడు.

**మలేసియా కెప్టెన్ మనోడే!**

మలేసియా జట్టు కెప్టెన్ డియాజ్ పాట్రో తండ్రి ఒడిశాకు చెందిన వ్యక్తి. 20 ఏళ్ల క్రితం మలేసియాకు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. నాలుగేళ్ల వయసులో డియాజ్ క్రికెట్‌లో అడుగుపెట్టాడు. చిన్నతనం నుంచే తన జీవితంలో క్రికెట్ ఒక భాగమైందని డియాజ్ చెప్పుకొచ్చాడు. "పదేళ్ల వయసులో కౌలాలంపూర్ అండర్ 16 జట్టు కోసం ఆడాను. 13 ఏళ్ల వయసులో మలేసియా అండర్ 16 జట్టుకు ప్రాతినిథ్యం వహించా. ఈ ఏడాది అదే జట్టుకు కెప్టెన్‌గా మారడంతోపాటు ఇప్పుడు అండర్ 19 మలేసియా జట్టుకు సారథిగా ఉన్నాను. ఇదంతా నా తల్లిదండ్రుల సహకారంతోనే జరిగింది. మా తండ్రిది ఒడిశా కావడంతో అక్కడ చాలా మంది బంధువులున్నారు. ఏడాదిలో ఒక్కసారైనా ఒడిశాకు వెళ్లి వారందరినీ కలుస్తుంటా. ఇక డేవిడ్ వార్నర్ నా అభిమాన క్రికెటర్. అందుకే, ఆయన జెర్సీ నంబర్ (31)నే నా జెర్సీకి పెట్టుకున్నా" అని డియాజ్ చెప్పాడు.

## 'ఛాంపియన్' ట్రైలర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

### పోస్టర్‌తోనే హైప్ పెంచేశారుగా




**టాకీస్:** రోషన్, అనస్వర రాజన్ జంటగా నటిస్తున్న సినిమా 'ఛాంపియన్'. ప్రదీప్ అద్వైత్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను స్వప్న సినిమాస్, జీ స్టూడియోస్, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ కాన్సెప్ట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

ఇక నందమూరి కళ్యాణ్ చక్రవర్తి, అర్చన కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన గిరిగిర, సల్లంగుండాలే పాటలు చార్ట్ బస్టర్ అయ్యాయి. ఈ క్రమంలో తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్ రిలీజ్ కానుంది అని మూవీటీమ్ వెల్లడించారు. ఈ మేరకు ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ.. 'ఛాంపియన్ ప్రపంచంలోకి ప్రయాణం ప్రారంభం కానుంది.. రేపు ట్రైలర్ విడుదల కానుంది' అని రాసుకొచ్చారు. ఇక పోస్టర్‌లో ఒక మట్టి గోడ మీద రోషన్ కూర్చొని ఉండగా బ్యాక్ గ్రౌండ్‌లో కూడా అతనిదే మరో ఫొటో ఉంది. ఇక ఆ పిక్‌లో బ్యాగ్ షోల్డర్‌కు వేసుకుని ఎవరినో చూస్తున్నాడు.

కాగా ఈ చిత్రానికి మిక్కీ జే మేయర్ అద్భుతమైన అల్బమ్ కంపోజ్ చేశారు. తోట తరణి ప్రీ-ఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతమైన డీటెయిల్స్‌తో రిక్రియేట్ చేశారు, ఆర్. మధీ కెమెరా వర్క్ ఆ ప్రపంచంలోకి మనల్ని లీనం చేస్తుంది. ఈ చిత్రానికి ఎడిటింగ్ బాధ్యతలను లెజెండరీ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 25న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

## శ్రీవారిని దర్శించుకున్న రాహుల్ సిప్లిగంజ్ దంపతులు



**టాకీస్:** తిరుమల శ్రీవారిని గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ దంపతులు దర్శించుకున్నారు. సోమవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. తితిదే అధికారులు వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు.




## MOVIE TIME

## ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ

టాకీస్: మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్టబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీ నగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్ ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందు కొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

## 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

**టాకీస్:** కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. 'అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం' అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన



ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

## 'సూర్య-46' సినిమా షూటింగ్ పూర్తి..

టాకీస్: కోలీవుడ్ కింగ్ సూర్య వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరిస్తూ ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. ప్రస్తుతం వరుసబెట్టి ప్రాజెక్టులు చేస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఫుల్ స్పీడ్‌లో ఉన్న సూర్య టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. ఈ చిత్రం 'సూర్య-46' వర్కింగ్ టైటిల్‌తో రాబోతుండగా.. ఇందులో సూర్య సరసన మలయాళ బ్యూటీ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై సాయి సౌజన్య, నాగవంశీ నిర్మిస్తున్నారు.
ఇక మేకర్స్ ఒక పక్కా ఫన్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కించారని టాక్. వెంకీ అట్లూరీ గత సినిమాల ట్రాక్ రికార్డ్ చూస్తూ.. ఈ సారి కూడా ఫ్యామిలీ ఆడియన్స్‌కు ఆకట్టుకునే అంశాలు పుష్కలంగా 'సూర్య-46' ఉంటాయని అర్థమవుతోంది. తాజాగా, మూవీ మేకర్స్ అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ పూర్తి అయినట్లు తెలుపుతూ.. కొన్ని ఫొటోలను షేర్ చేశారు. ఇక త్వరలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా మొదలు పెట్టేందుకు టీమ్ రెడీ అవుతోందని తెలుస్తోంది.
ఇక ఈ మూవీతో వెంకీ తన సక్సెస్ ట్రాక్‌ని కంటిన్యూ చేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నాడట. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాష్ సంగీతం



అందిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్లు రానున్నాయట. ఇక ఈ చిత్రాన్ని మూవీ మేకర్స్ వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్‌గా మే 1న తీసుకురావాలనే ప్లాన్‌లో ఉన్నట్లు సమాచారం. సమ్మర్ వరకి అన్ని చిత్రాలు విడుదల అవుతాయి.. సింగిల్‌గా వచ్చి హిట్ అందుకోవాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా

టాకీస్: తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.
ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల




చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.